మా కస్టమర్ దేవుళ్ళకు క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి మరియు ఉగాది శుభాకాంక్షలతో...
జయశ్రీ సూపర్ మార్కెట్
వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి 2000/- కొనుగోలుపై స్క్రాచ్ కార్డ్ పొందండి
50/- ల నుంచి 5,000/- వరకు తక్షణ నగదు బహుమతి అందుకోండి
16-11-2023 నుండి ఆఫర్ ప్రారంభం
వాట్సాప్ ఆర్డర్ కొరకు : 98491 99396, 95530 73739
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ (నెహ్రూ బజార్, మార్కాపురం)
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ (వాటర్ ట్యాంక్ ఎదురు వీధి, మార్కాపురం)
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ ( గ్రీన్ పార్క్ రెస్టారెంట్ ఎదురు, కంభం)
1500/- ఆపై కొనుగోలు పై ఉచిత హోమ్ డెలివరి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
నవంబర్ : 29 బుధవారం సంపుటి : 27 సంచిక : 262

# ఎస్పీ ని కలిసింది మీపార్టీ నాయకులే కదా..!

## నా ప్రోద్భలంతో అని అంటే ఎలా?



అగ్ని న్యూస్,మార్కాపురం: జిల్లా ఎస్పీ కార్యాలయం ఎదుట మీపై ఆరోపణలు చేసిన వారు మీ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కి చెందిన వారు కాదా అని టీడీపీ మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి ధ్వజమెత్తారు. 2లో

# మీడియా ఎదుట నాపై దుష్ప్రచారం తగదు

– కెపి కృష్ణ మోహన్ రెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం: ఇటీవల జిల్లా ఎస్పీ కార్యాలయం ఎదుట మార్కాపురం కు చెందిన నలుగురు వ్యక్తులు తమ భూములను ఆక్రమించి బెదిరిస్తున్నారని మీడియాతో మాట్లాడారు. ఈ క్రమం లో కొందరు నాపై ఆరోపణలు చేయడం విచారకరమని , దీని వెనుక టీడీపీ నాయకులు ఉన్నారని ఆరోపించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దరిమడుగు గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి కి,అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తితో భూ తగాదాలు ఉన్నాయని, ఇందులో నన్ను లాగడం మంచిపద్ధతి కాద న్నారు. గ్రామ చెరువు దశాబ్దాల క్రితం నాటి అంశం అని అన్నారు. రామడుగు రమేష్ కు, మా పార్టీ కే చెందిన మరో వ్యక్తితో ఉన్న విభేదాలు అని, అది మా పార్టీ అంతర్గత వ్యవహారం అని దానిని మేం సరిచేస్తున్నామని తెలిపారు. 2లో

# వైసీపీకి ఓటు వేస్తే భూకబ్జాలను సమర్ధించినట్టే

– మాజీ ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేస్తే, ఆ పార్టీ నాయకుల భూ ఆక్రమణలు, దౌర్జన్యాలను సమర్ధించినట్లే అని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి అన్నారు. పట్టణంలోని 13వ వార్డ్ లో "బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, వృద్ధులు, యువత,కందులకు ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూమార్కాపురం వైసీపీ నాయకులు యధేచ్ఛగా భూ ఆక్రమణలకు తెగబడ్డారని ఆరోపించారు. మరోసారి వారి మాయమాటలు నమ్మి మోస పోతే నష్టపోతారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వార్డులలో ప్రతి ఒక్కరిని 2లో

# ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

– జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్




అగ్ని న్యూస్, మార్కాపురం:ఎన్నికల సంబంధిత విధులలో పాల్గొనే సిబ్బంది ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు.ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన క్లెయిమ్స్ పరిష్కారం పై మంగళవారం మార్కాపురం లోని సౌజన్య కన్వెన్షన్ హాలులో బి.ఎల్. ఓ.లు, సూపర్వైజర్ లు, డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలతో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ క్లెయిమ్స్ పరిష్కారంలో నిబంధనలు ఏమాత్రం ఉల్లంఘించరాదని స్పష్టం చేశారు. లోపరహితమైన ఓటర్ల జాబితాను రూపొందించడంలోనే ఎన్నికల ప్రక్రియ దాదాపు సగం పూర్తయినట్లుగా ఉంటుందన్నారు. అందుకే ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా ఓటర్ల జాబితాను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. 5లో

## మీడియా ఎదుట నాపై దుష్ప్రచారం తగదు

పోరెడ్డి నాగిరెడ్డి విషయం లో నాకు ఎలాంటి సంబంధం లేదని, నాగిరెడ్డి ద్వారా మోస పోయిన వారికి నేను మద్దతు ఇచ్చానని చెప్పారు. పై విషయాల్లో నాకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కాని నాకు సంబంధం లేదని స్పష్టం చేశారు.దేవాలయ అభివృద్ధి నిధులు మీ పార్టీ వారే లెక్కలు చూస్తున్నారని, విచారణ చేసుకోవాలి అని సలహా ఇచ్చారు. భూ ఆ క్రమాలలో ఎలాంటి పనైనా సిట్ ద్వారా పరిష్కారం చేసుకుందాంరా అని స్వాగతించారు అభివృద్ధి విషయంలో ఎక్కడైనా చర్చకు సిద్ధమంటూ టీడీపీ నాయకులకు ఆఫర్ ఇచ్చారు.

## ఎస్పీ ని కలిసింది మీపార్టీ నాయకులే కదా..!

మీ పార్టీ వారు చేసిన వ్యవహారానికి నన్ను బాధ్యులు చేయడం నీకు మాత్రమే సాధ్యం అని ఆయన ఎద్దేవా చేశారు. మంగళవారం సాయంత్రం ఆయన తన స్వగృహంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. విశ్వశాంతి నాగిరెడ్డి విషయం లో కర్నూలు లో ఉన్న కుమారి వెనుక ఉండి నడిపించేది నీవు కాదా? మార్కాపురం లో మీ దోపిడీ తట్టుకోలేక జనం వారి స్థలాలకు కంచెలు వేసుకుని కాపాడుకునేందుకు నానా అగచాట్లు పడుతున్నారని చెప్పారు. గౌంట్లా చక్రపాణి విషయం లో అలా నోటికి వచ్చినట్లు మాట్లాడడం సిగ్గుచేటు. శివమాల వేసుకుని ఇలా అబద్ధాలు చెప్పడం మంచి పద్ధతి కాదు అని అన్నారు. దేవండ్ల సుబ్బారావు గురించి.. ఆయన ఎవరికి ఏమి అమ్మారు అని మేం అడిగామా.. రాచపూడి జ్యోతి విషయం లో.. అన్నదమ్ముల గొడవల్లో నీవు తలదూర్చి వారి ఆస్తిని కబ్జా చేసిన ఘనత మీది కాదా అని రామిరెడ్డి ప్రశ్నించారు. దేవాలయం విషయం లో మేము ఏమి చేసింది, మీరు ఏమి చేసింది ప్రజలకు తెలుసు.వెండి రథం ఏర్పాటు చేసి, రథసప్తమి పండుగ ను మార్కాపురంలో నిర్వహించిన ఘనత మాదే అని స్పష్టం చేస్తున్నామన్నారు. ఇదుపూరు జగనన్న గృహాలు నిర్మించే స్థలాన్ని, టీడీపీ ప్రభుత్వం హయాంలో కొనుగోలు చేసిన వాట వాస్తవం కాదా? మార్కాపురం పట్టణానికి మంచినీటి పథకం కోసం రూ. 40 కోట్లు విడుదల చేసిన ఘనత కందుల నారాయణరెడ్డి దే అనే విషయం తెలుసుకుంటే మంచిది అన్నారు.మార్కాపురం పట్టణం లో మార్కెట్ యార్డు దగ్గర నుంచి పూల సుబ్బయ్య కాలనీ వరకు సిసి రోడ్డు, సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసింది టీడీపీ కాదా అని అన్నారు. పిఆర్ అతిధి గృహంలో ఇండోర్ స్టేడియం 80శాతం నిర్మాణం టీడీపీ హయాంలో కాదా అని ప్రశ్నించారు.టీటీడీ కళ్యాణ మంటపం విషయం లో అన్ని పార్టీల ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేసి, పబ్లిక్ ఫండ్ వసూలు చేసి ప్రభుత్వానికి ఇచ్చింది టీడీపీ నాయకులు కాదా అని అడిగారు. వెలుగొండ రెండవ టన్నెల్ కోసం ఉద్యమం చేసి, దానిని సాధించింది కందుల నారాయణరెడ్డి అనే విషయం తెలుసుకుంటే మంచిది అని హితవు పలికారు. హైకోర్టు ద్వారా డైరెక్షన్ పొంది, మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ద్వారా నాకు అనుకూలంగా ఉత్తర్వులు జారీ అయిన తోకపల్లి భూమి పై కూడా నీవు తప్పుడు ఆరోపణలు చేయడం నీ వ్యక్తిత్వానికి నిదర్శనం అని అన్నారు.అధికార పార్టీ నాయకుల భూ ఆక్రమణలకు బలైన వారికి అండగా ఉంటాం అని, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మీమీ భూములను తిరిగి బాధితులకు అప్పగిస్తామని ఆయన బరోసా ఇచ్చారు. మీడియా సమావేశంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున,పట్టణ అధ్యక్షుడు మౌలాలి,మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి రామాంజులరెడ్డి, కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, మాజీ ఎయంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.



## మట్కా బుకర్ అరెస్టు

అగ్ని న్యూస్, గిద్దలూరు:గిద్దలూరు రాచర్ల గేట్ సమీపంలో ని ఒక బంకులో మట్కా రాస్తున్న బుక్కర్ ను సెబ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.పక్కా సమాచారం తో సెబ్ సబ్ ఇన్స్పెక్టర్, కానిస్టేబుల్ ఇద్దరు కలిసి బుక్కరలను పట్టుకొని సబ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కు అప్పజెప్పారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

## వైసీపీకి ఓటు వేస్తే భూకబ్జాలను సమర్థించినట్టే

ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలు కనుక్కున్నారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగే సంక్షేమ పథకాలను వివరించారు.మార్కాపురంలో అధికార పార్టీ నాయకులు అధికారం చేతిలో ఉందని అడ్డగోలుగా కంటికి కనిపించిన ప్రతి స్థలాన్ని, ఇళ్లను, చివరకు శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి భూములను కూడా వదలకుండా కబ్జా చేస్తున్నారని, అక్రమంగా ప్రజల నుండి దోచిన డబ్బు మదంతో వచ్చే ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని వచ్చే ఎన్నికల్లో వైసిపి నాయకులు ఓటుకు వేల రూపాయలైనా ఇవ్వగలిగే అక్రమ సంపాదన సంపాదించారని వైసిపి వాళ్లు ఇచ్చే డబ్బులు తీసుకొని ఓట్లు మాత్రం తెలుగుదేశం పార్టీకి వేయాలని ప్రజలకుపిలుపునిచ్చారు.పూల సుబ్బయ్య కాలనీ పరిసర ప్రాంతాలలో,మార్కాపురం పట్టణంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా గతంలో ఆదుకున్నానని భవిష్యత్తులో కూడా ఆదుకుంటానని ఈ ప్రాంతంలో రోడ్లు వేసినా, మంచి నీటి సదుపాయం కల్పించినా అది తెలుగుదేశంపార్టీతోనే గతంలో సాధ్యమైందని, ఈ ప్రాంతంలో హిందువులకు స్మశాన వాటిక అవసరమని వచ్చే తెలుగుదేశం ప్రభుత్వంలో కచ్చితంగా స్మశాన వాటిక ఏర్పాటు చేస్తామని కాలనీ వాసులకు మాట ఇచ్చారు.. భవిష్యత్తులో పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని ప్రజలకు వాట ఇచ్చారు.ఎన్నికలు సమీపించే కొలది వైసిపి నాయకులు కల్లబొల్లి కబుర్లు చెప్తారని వారి మాటలు నమ్మి మరొకసారిమోసపోవద్దని మరొకసారి వైసీపీకి ఓటు వేస్తే మార్కాపురం పట్టణంలో ఎవరి స్థలాలు ఇళ్లు మిగల్చరని అభివృద్ధి కావాలంటేతెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, క్లస్టర్ ఇన్చార్జి కందుల రామిరెడ్డి, పట్టణ అధ్యక్షులు మౌలాలి, ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీను, గులాబ్,13వ వార్డు నాయకులు, కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో పూలేకు ఘన నివాళి



అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో మహాత్మా జ్యోతి రావు పులే 133 వర్ధంతి సందర్భంగా గిద్దలూరు పట్టణంలో జయరామ్ లాడ్జ్ వెనుక ఉన్న పార్క్ లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్య క్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు భవనాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ సాధరణ కుటుంబం లో పుట్టిన ఆయన ఉన్నతమైన చదువు పూర్తి చేసి ఉపాధ్యాయ వృత్తి లో ఉంటూ ఆ రోజులలో పేదలు బలహీన వర్గాలకు చెందిన వారి చదువులకి వారి ఆర్థిక క స్థితి గతులను మెరుగు పరిచే విధంగా సమాజ నిర్మాణం లో ఎంతో గానో కృషి చేశారని అన్నారు. వారి స్ఫూర్తి తో నేటి యువత సమాజ నిర్మాణానికి ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదికార ప్రతినిధి డాక్టర్ జే వి నారాయణ, నియోజక వర్గ కో కన్వీనర్ గుమ్మా రాముడు,జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు,జిల్లా ఓ బి సి ప్రధాన కార్యదర్శి బాధుల్లా, రాష్ట్ర కిసాన్ మోర్చ కార్య వర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, ఓ బిసి ఉపాధ్యక్షుడు కంచర్ల ప్రవీణ్ గౌడ్, జిల్లా ఓ బి సి మోర్చా కార్య దర్శి చక్రం ,రమణ ,శివ పురం రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ అధికారంలోకి రావడం తధ్యం

- అధికారంలోకి రాగానే మార్కాపురం జిల్లా
- వెలుగొండ ప్రాజెక్టు వాయిదాల ప్రాజెక్టు గా మార్చారు



అగ్ని న్యూస్,పొదిలి: రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని, అధికారంలోకి రాగానే మార్కాపురం ను జిల్లా గా ప్రకటిస్తామని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి కందుల నారాయణరెడ్డి తెలిపారు. మండలంలోని నందిపాలెం గ్రామంలో బూత్ లెవెల్ కమిటి సభ్యులతో నిర్వహించిన సమావేశం లో కందుల నారాయణరెడ్డి పాల్గొని మాట్లాడుతూ అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రతి పక్షాల పై అక్రమ కేసులు బనాయించే దుర్మార్గపు ఆలోచనలు మానుకోవాలనీ హితవు పలికారు.ప్రతి కార్యకర్త కు అండగా ఉంటానని గ్రామ గ్రామం, పల్లె పల్లె తిరిగి ప్రజలను చైతన్య వంతులను చేయాలనీ అధికార పార్టీ అక్రమాలు ప్రజలకు తెలియాజేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పొదిలి టిడిపి నాయకులు ఓబుల్ రెడ్డి, కుద్దుస్, అనీల్,గౌస్,గునుపూడి భాస్కర్ ,కాటూరి పెద్దబాబు, చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ సమైఖ్య మ్యారేజ్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం





అగ్నిన్యూస్,మార్కాపురం:న్యూ సమైఖ్య మ్యారేజ్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాపు సంఘం నాయకులు,జిల్లా టిడిపి అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య,నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పివి కృష్ణారావు, మ్యారేజి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కమిటీ కన్వీనర్ తాడి బాలకృష్ణ తదితరులు ఉన్నారు.



## 30 వైసిపి కుటుంబాలు టిడిపి లో చేరిక

అగ్ని న్యూస్,మార్కాపురం: మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సమక్షంలో పొదిలి మండలంలోని పోతవరం గ్రామానికి చెందిన 30 ఎస్సీ వైసీపీ కుటుంబాలు, తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనతో విసుగు చెంది మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మీద భరోసాతో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో గాలిముట్టి శ్యాంబాబు, గాలిముట్టి దేవదాసు, గాలి ముట్టి ఆనంద్, గాలిముట్టి సాంసన్, గాలి ముట్టి నరసింహారావు, గాలి ముట్టి బలరాం, గాలి ముట్టి మరియా బాబు, గాలి ముట్టి సుమన్, గాలి ముట్టి నరసింహులు, గాలిముట్టి నరసయ్య, రాచపూడి వెంకటేష్, రాచపూడి ఏసోబు, గాలిముట్టి సాంసంన్, గాలి ముట్టి యేసయ్య, గాలి ముట్టి సామ్యూలు, గాలిముట్టి ఏసుబాబు, గాలి మట్టి అనిల్, గాలిముట్టి అంకయ్య, గాలి ముట్టి థమాస్, గాలి మట్టి రవి, గాలి ముట్టి సుధాకర్ రావు, గాలి ముట్టి బాలరాజు, గాలిముట్టి ప్రవీణ్, గాలి ముట్టి చింటూ, గాలిముట్టి విజయ్ బాబు, గాలిముట్టి సతీష్, గాలిముట్టి మనోజ్, గాలిముట్టి అంకయ్య, గాలిముట్టి పెద్దయ్య, గాలిముట్టి నవ్వయ్య, గాలిముట్టి శరత్ బాబు తదితర 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు.ముందుగా పొదిలి మండలం లోని నందిపాలెం కమిటీ సభ్యులతో సమావేశమై భవిష్యత్తుకు గ్యారంటీ బాట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ వచ్చే 5 రోజుల్లో పూర్తి చెయ్యాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు , గ్రామ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో బీజేపీ నాయకులు



అగ్ని న్యూస్, గిద్దలూరు: కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గుంటూరు లోని వ్యవసాయ శాఖ రాష్ట్ర కార్యాలయం ముట్టడి కి పిలుపును ఇచ్చింది.రాష్ట్రం లో కేవలం110మండలాలని కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రచురించిందని, మిగిలిన మండలాలనీ ప్రకటించమని డిమాండ్ చేస్తూ ముట్టడి కి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం కు వెలుతున్న గిద్దలూరు బీజేపీ నాయకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల చర్యల ను పార్టీ నాయకులు పిడతల రమేష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.




## గ్రీవెన్స్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం మున్సిపల్ కార్యాలయం అవరణలో ఎపిసీఓస్ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ సమావేశంలో మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎపిసీఓస్ స్టేట్ డైరెక్టర్స్ మురళి,భాస్కర్ రెడ్డి,ఐటీ వింగ్ వైస్ ప్రెసిడెంట్ రోషి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళి కృష్ణ , వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాస్, కమీషనర్ గిరి కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఎపిసీఓస్ వర్కర్లు అందరూ పాల్గొని వారి సమస్యలను తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఇజ్రాయిల్ పేటపై కోపమేల?

### – ఉక్కు పాదం మోపుతున్న అధికారులు?

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: పట్టణంలోని ఇజ్రాయిల్ పేటపై స్థానిక విద్యుత్,రెవెన్యూ అధికారులు తమ హవా చాటుతున్నారు. అనుమతులు లేకుండానే గృహాలు నిర్మించాలని రెవిన్యూ అధికారులు సంస్థల పనిచేస్తూ స్పందించడం లేదంటూ విద్యుత్ అధికారులు ఇజ్రాయిల్ పేటపై ముప్పేట దాడి నిర్వహిస్తున్నారు. వివరాలకు గత కొద్ది రోజుల క్రితం పలువురు విద్యుత్ శాఖ అధికారులతో పాటు స్థానిక కార్యాలయంలో బాధ్యతలు నిర్వహిస్తున్న అసిస్టెంట్లు సైతం సస్పెండ్ అయి ఉన్నారు. ఇజ్రాయిల్ పేటలో అధికంగా బిల్లులు వస్తున్నాయని కానీ పేట వాసులు చెల్లించడం లేదంటూ, అలాగే సంస్థకు చెందిన పలువురు ఉద్యోగులు బాధ్యతలు సక్రమంగా నిర్వహించడం లేదంటూ డివిజన్ అధికారులు కొంతమంది సస్పెండ్ చేసి ఉన్నారు. అసలు విషయం ఏమిటంటే దశాబ్దాలుగా విద్యుత్ శాఖ అధికారులు ఇజ్రాయిల్ పేటలో మీటర్ రీడింగ్ తీయలేదు. పే స్లిప్పులు ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన మీటర్ల ఏర్పాటు జరిగిన వాటికి సబ్సిడీ ఉన్నా కూడా పట్టించుకున్న నాధుడు లేడు. ప్రస్తుతం ఎర్రగొండపాలెం, త్రిపురాంతకం,పుల్లలచెరువు మండలాల్లో పెద్ద ఎత్తున మీటర్లను ఏర్పాటు చేసి ఉన్నారు. కానీ సంబంధిత ఉద్యోగులు బిల్లులు తీయని పరిస్థితి. కానీ గత కొద్ది రోజుల క్రితం ఇజ్రాయిల్ పేటలో దళితవాడలో బిల్లులు అధికంగా ఉన్నాయని ఒక చిరుద్యోగి సమాచారం అందజేయడంతో ఆగమేఘాల మీద కొందరు విద్యుత్ ఉద్యోగులను సస్పెండ్ చేసి ఉన్నారు. ప్రత్యేకంగా శాఖలు బిల్లులు తీయడానికి కొందరు ఉంటారు అలా కాక ప్రభుత్వ ఉద్యోగులే దానికి పూర్తి కారణమంటూ ఇజ్రాయిల్ పేటలో బాధితులుగా ఉన్న,విధుల నుండి తొలగించడం దారుణమని పేటవాసులు తెలియజేస్తున్నారు. చిన్న వయసులోనే స్థానికంగా ఉన్నవారు పోస్టులు పొంది ఉన్నారు. కానీ కొందరిని కాదు అని మరికొందరు ముద్దు అంటూ కేవలం పట్టణానికి చెందిన ఇజ్రాయిల్ పేట విద్యుత్ ఉద్యోగులను సస్పెండ్ చేయటం అలాగే మరికొందరిని విధుల నుంచి తొలగించడం ఎంతవరకు భావ్యమని వారు అంటున్నారు. అలాగే గడిచిన వారం క్రితం పట్టణ శివారులోని వినుకొండ రోడ్డులో రూపాయి రూపాయి కూడబెట్టి స్థలాలు కొనుగోలు చేసిన ఇజ్రాయిల్ పేట వాసులపై స్థానిక రెవెన్యూ అధికారులు తమ పెత్తనం చెలయించారని వారు ఆరోపిస్తున్నారు. వినుకొండ రోడ్డులో దశాబ్దాల క్రితమే తాము భూములు కొనుగోలు చేసే నిర్మాణాలను సైతం చేపట్టి ఉన్నామని కానీ తమకు ఎటువంటి వివరణ ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు తమకు ఆస్తి నష్టం కలిగించారంటూ ఇజ్రాయిల్ పేట ఇజ్రాయిల్ పేట వాసులు తెలియజేస్తున్నారు.న్యాయబద్ధంగా రెవెన్యూ రికార్డు ప్రకారం సమస్య ఉంటే పూర్తి వివరాలు సేకరించాలని అలాకాక అర్ధరాత్రి సమయంలో ఎవరికీ వివరణ ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని వారు అంటున్నారు. మొత్తం మీద విద్యుత్, రెవెన్యూ అధికారులు చేసిన పనితీరు ఇజ్రాయిల్ పేటలో దెబ్బ కొట్టే విధంగా తయారయింది. న్యాయ న్యాయాలు విచారించకుండా అధికారులు చేపట్టిన అత్యుత్సాహం ఎన్నికల సమయంలో కొంచెం ఇబ్బందికరంగా తయారయింది



# 3 న దివ్యాంగులకు దీర్ఘకాలిక ప్రయోజనాల కార్యక్రమం

అగ్ని న్యూస్,మార్కాపురం: డిసెంబర్ 3 న స్థానిక ప్రెస్ క్లబ్ లో దివ్యాంగులకు దీర్ఘకాలిక ప్రయోజనాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైసీపీ దివ్యాంగుల విభాగం ప్రకాశం జిల్లా అధ్యక్షులు దొంతిరెడ్డి గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దొంతిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జున రెడ్డి ఆశీస్సులు, సహాయ సహకారాలతో వై యస్ ఆర్ సి పి దివ్యాంగుల విభాగం డిసెంబర్ 3 వ తేదీ ఆదివారం ఉదయం 8 కు మార్కాపురం పట్టణంలో ప్రెస్ క్లబ్ నందు దివ్యాంగులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగే విధంగా కార్యక్రమాలు చేస్తున్నట్లు వై యస్ ఆర్ సి పి దివ్యాంగుల విభాగం ప్రకాశం జిల్లా అధ్యక్షులు దొంతిరెడ్డి గోపాల్ రెడ్డి తెలిపారు. మానసిక దివ్యాంగులకు ఉచితంగా కిట్లు కోసం, ఆసక్తి ఉన్న వారికి ఉచిత కంప్యూటర్ శిక్షణ కోసం, ఆర్థికంగా బాగా ఇబ్బంది పడుతున్న దివ్యాంగులకు దాతల సహకారంతో చిరు వ్యాపారాలు చేసుకునే విధంగా ఆదుకోవడం కోసం, ఆర్థికంగా స్థిరపడిన దివ్యాంగులకు వివాహాలు విషయమై జిల్లా వ్యాప్తంగా వివాహపరిచయ వేదిక ద్వారా వివాహాలు చేసేందుకు, ఉచితంగా రాయితీ బస్సు పాస్లు కొరకు అప్లికేషన్ లు తీసుకొనబడునని, మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జున రెడ్డి గారిపై నమ్మకంతో రెండవసారి శాసనసభ్యుడుగా అవకాశం కల్పించినందుకు ఘనంగా సన్మానించాలని, దివ్యాంగుల విభాగం మార్కాపురం టౌన్ మరియు రూరల్ అధ్యక్షులు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాలను చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన దివ్యాంగులకు మధ్యాహ్నం భోజన వసతి కల్పించిన 9వ బ్లాక్ కౌన్సిలర్ సిరాజ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన దివ్యాంగులు తమ యొక్క సదరం సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, రెండు ఫోటోలు, ఫోన్ నెంబర్ ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై యస్ ఆర్ సి పి దివ్యాంగుల విభాగం ప్రకాశం జిల్లా అధ్యక్షులు దొంతిరెడ్డి గోపాల్ రెడ్డి, మార్కాపురం టౌన్ అధ్యక్షుడు నడికట్టు వెంకట రమణారెడ్డి, మార్కాపురం రూరల్ అధ్యక్షుడు లుంజల శేఖర్, మార్కాపురం టౌన్ ప్రధాన కార్యదర్శి చముడురి సురేంద్ర, మార్కాపురం టౌన్ కోశాధికారి తుంబేటి వెంకట రమణ పాల్గొన్నారు.

# అట్టడుగువర్గాల వృద్ధికై కృషి చేసిన దార్శనికుడు పూలే



అగ్ని న్యూస్,మార్కాపురం:సామాజిక అసమానతలపై అలుపెరగని పోరాటం చేసి,వెనుక బడిన వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే కె పి నాగార్జున రెడ్డి తెలిపారు. పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి శాసనసభ్యులు కేపీ నాగార్జున రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బాలమురళీ కృష్ణ, పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వైస్ చైర్మన్ ఇస్మాయిల్, వైస్ చైర్మన్ 2 అంజమ్మ శ్రీనివాసులు ,ఎంపీపీ అరుణ చెంచిరెడ్డి,పట్టణంలోని కౌన్సిలర్ లు,వార్డ్ ఇంఛార్జ్ లు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

బి.ఎల్. ఓ. లలో సచివాలయ సిబ్బంది కూడా ఉన్నందున ఎన్నికలకు సంబంధించిన విధులను మన రెగ్యులర్ డ్యూటీ కాదనే అభిప్రాయంతో ఎవరూ ఉండరాదని, ప్రభుత్వం నుంచి జీతం తీసుకుంటున్న ఏ ఉద్యోగినైనా చట్టప్రకారం ఎన్నికల విధులలో ఉపయోగించుకోవచ్చు అని చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పెళ్లి చేసుకుని వేరే ప్రాంతానికి వెళ్లిపోయిన మహిళలు, చనిపోయిన, వలస వెళ్లిన వారి ఓట్ల తొలగింపు విషయంలో బిఎల్ఓ లు కచ్చితంగా నిబంధన ప్రకారం వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. డిసెంబరు తొమ్మిదో తేదీ నాటికి వచ్చే క్లెయిములు అన్నింటినీ పరిష్కరించి జనవరిలో పబ్లిష్ చేసే ముసాయిదా ఓటర్ల జాబితాలో అర్హుల పేర్లు ఉండేలా చూడాలన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఈ.పి.నిష్పత్తి, జండర్ నిష్పత్తిని బేరీజు వేసుకోవాలని చెప్పారు. ఈ విషయాలలో వాలంటీర్లను ఎంత మాత్రమూ భాగస్వాములను చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిధంగా 18 ఏళ్లు నిండిన విద్యార్థులందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా చూడాలని కాలేజీల యాజమాన్యాలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు, సబ్ కలెక్టర్ సేతు మాధవన్, నియోజకవర్గ పరిధిలోని మార్కాపురం మునిసిపల్ కమిషనర్ గిరి కుమార్, పొదిలి కమీషనర్ డానియల్, మార్కాపురం తహశీల్దారు మంజునాథ రెడ్డి, పొదిలి తహశీల్దార్ అశోక్ రెడ్డి, కొనకనమిట్లతహశీల్దార్ షాజన్,తర్లుపాడు తహశీల్దార్ పాల్గొన్నారు.



## జగనన్నను మళ్లీ ఆశీర్వదించండి

### - మండల కన్వీనర్ పాలిరెడ్డి

అగ్ని న్యూస్, పెద్దారవీడు: ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమాన్ని మద్దలకట్ట సచివాలయంలో నిర్వహించారు. జగనన్న ప్రభుత్వ పాలనలో ఇప్పటివరకూ అందించిన డీబీటీ, నాన్ డీబీటీ పథకాల లబ్దిని తెలియజేస్తూ ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి 'ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే..' బుక్ లెట్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ.. జగనన్న మనకి మళ్ళీ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని మొదలు పెట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఏ ముఖ్యమంత్రి కూడా ఆ విధంగా ప్రజల్ని ఇంతలా ఓన్ చేసుకున్నదిలేదన్నారు. ప్రజలందరి అవసరాలు కూడా తెలుసుకుని వివిధ సంక్షేమ పథకాల రూపంలో వారికి అందిస్తున్నారన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను కూడా తీరుస్తున్నారన్నారు. అందుకే ఇలాంటి పాలన ప్రజలు మళ్లీ పొందాలంటే కచ్చితంగా ఈ రాష్ట్రానికి జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని స్పష్టం చేశారు. అందుకే ఈ విషయాన్ని 'ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందకు కావాలంటే..'కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. వాలంటీర్స్, గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలు అందరు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మళ్లీ మరోసారి ముఖ్యమంత్రిగా వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, జడ్పిటిసి ఏరువ చలమారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ ఏరువ వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచి గుంటు గాలెమ్మ, మండల సోషల్ మీడియా కన్వీనర్ శొంఠి నాగార్జున రెడ్డి, వైసీపీ నాయకులు మూల సత్యం రెడ్డి , ఏరువ వెంకటేశ్వర్ రెడ్డి, మూల శ్రీనివాసరెడ్డి, మూల వెంకటరెడ్డి,పాల్గొన్నారు..




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి



అగ్ని న్యూస్, మార్కాపురం: పూలే ఆశయ సాధనకు సభ్యులు కృషి చేయాలని బిసి బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి ఎల్ పి యాదవ్ తెలిపారు. మహాత్మ జ్యోతిబా పూలే 133 వ వర్ధంతి కార్యక్రమాన్ని మార్కాపురం బీసీ భవన్ లో నిర్వహించగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి పలువులు బీసీలు పూలే చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి ఎల్ పి మాట్లాడుతూ వారి ఆశయ సాధన కోసం మార్కాపురం బీసీ భవన్ సభ్యులు, బి సి లు కృషి లని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి గౌడ్ దూదేకుల మస్తానయ్య, ఉపాధ్యాయ సంఘం నుంచి గోసు సుబ్బారావు యాదవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చక్రపాణి యాదవ్, బుర్రి చిన్న వెంకటేశ్వర్లు పిన్నిక శివకుమార్, వినయ్ కుమార్, తిరుపతి గౌడ్, నాగం రామకృష్ణ, రాంబాబు, ముదిరాజ్, వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై గళం విప్పిన ఇరుపక్షాల నాయకులు

– రసాభాసగా మండల సర్వసభ్య సమావేశం

అగ్ని న్యూస్, పెద్దారవీడు:మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలపై స్వపక్ష, విపక్ష ప్రజాప్రతినిధులు గళం విప్పడంతో అన్ని శాఖలపై సమీక్షలు జరక్కుండానే అర్ధాంతంగా సమావేశం రసాభాస గా ముగిసింది. మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశం కు ఎంపీపీ బెజవాడపెద్ద గురవయ్య అధ్యక్షత వహించగా, ఎంపీడీవో రాజకుమార్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా జడ్పిటిసి ఏరువా చలమారెడ్డి పాల్గొన్నారు.ఎంపీడీవో రాజకుమార్ ఆయన పని చేస్తూ మనందరం గట్టిగా పనిచేసి జిల్లాలో మండలాన్ని ప్రథమ స్థానంలో నిలిపే విధంగా పనిచేయాలని పంచాయతీ సెక్రెటరీ తెలుపగా వారితో పని చేయడం మా వల్ల కాదని మూకుమ్మడి గా నెల రోజులు సెలవు పెట్టారంటే ఎటువంటి దౌర్భాగ్య స్థితిలో మన ఉద్యోగస్తులు ఉన్నారని దేవరాజు గట్టు సర్పంచ్ మెట్టు శ్రీనివాసులురెడ్డి గట్టిగా నిలదీశారు. ఈ విషయంలో ప్రజా ప్రతినిధులు సర్పంచులు, ఎంపీటీసీలు అందరూ పనిచేసే ఎంపీడీవోకి మా మద్దతు అని గట్టిగా తెలియజేశారు. మొదటగా విద్యాశాఖ పై, నీటి సమస్య పై, ఉపాధి హామీ పథకం పై, అంగన్వాడి కేంద్రాలపై, చివరగా వెలుగొండ ప్రాజెక్ట్ ముంపు గ్రామాల్లో రోడ్ల అధ్వాన్నం పై ఆ గ్రామాల సర్పంచ్ లు నిరసన తెలియజేశారు.ఎన్నో సార్లు అధికారులకు చెప్పినా ఫలితం లేదంటూ సమావేశాన్ని సర్పంచ్ లు బహిష్కరించారు.ఇలా ప్రతీ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు తమ గళం విప్పినా అధికారుల దగ్గర సమాధానాలు రాకపోవడంతో మండల సర్వసభ్య సమావేశాన్ని ఇంకా కొన్ని శాఖలపై సమీక్ష ఉండగానే ముగించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బుజ్జి భాయ్, విద్యుత్ ఏఈ రమేష్, ఏపిఎం శ్రీనివాసులు, ఉపాధి హామీ ఈసీ మంత్రు నాయక్, పంచాయతీరాజ్ రవీంద్రారెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి ఆదిరెడ్డి,మండల విద్యా శాఖ అధికారి శ్రీనివాసులు,హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ నాసరయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.




## మళ్ళీ జగనన్నే రావాలి - చైర్మన్ చిర్లంచర్ల



అగ్ని న్యూస్, మార్కాపురం: ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే అనే వినుత్న కార్యక్రమము ద్వారా ప్రజల ముందుకు మన ప్రభుత్వము వెళుతుంది అని మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురలీకృష్ణ అన్నారు. ఎపి కి జగన్ ఎందుకు కార్యక్రమములో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళి కృష్ణ పాల్గొన్నారు. ప్రజలకు మరింత మంచి చేయడానికి మరోసారి వైఎస్ఆర్సీపీ అధికారం లోకి రావాలన్నారు.అందుకే వై ఏపీ నీడ్ జగన్ అనే కార్యక్రమము ద్వారా మరింత చేరువ కానున్నది మన ప్రభుత్వము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈ సుభాని,కౌన్సిలర్ కొత్త కృష్ణ ,కౌన్సిలర్ దొడ్డా భాగ్యం, వార్డ్ అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం చైర్మన్ గారు కౌన్సిలర్లు,ఇంటి ఇంటికి తిరిగి ప్రజల అభిప్రాయ సేకరణ చేశారు.ఈ సేకరణలో ప్రజల నుండి విశేష స్పందన లభించింది.

### ఉపాధి హామీ పి ఆర్ ఎ సమావేశంలో

## పనుల గుర్తింపు



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని నాయుడుపల్లి గ్రామ పంచాయతీలో మార్కాపురం ఎంపిడిఓ టి చందన ఆధ్వర్యంలో ఎన్ ఆర్ ఈ జి ఎస్ పనులకు సంబంధించిన పిఆర్ఎ (పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్) నిర్వహించారు. ప్రజల అభీష్టం మేరకు కందకం, కమ్యూనిటీ సోక్‌పిట్‌లు, సిసి రోడ్లు, జంగిల్ క్లియరెన్స్‌తో సహా వివిధ పనులను గుర్తించారు. ఈ సందర్భంగా మహిళలు మ్యాప్‌లు గీయడంతో పాటు పనుల గుర్తింపులో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ జీవరత్నం,ఇసి,టిఎ,ఎఫ్ఎ,గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రజా నాయకుడా... నిండు నూరేళ్లు వర్ధిల్లు




## - అట్టహాసంగా జడ్పిటిసి పుట్టినరోజులు వేడుకలు

అగ్ని న్యూస్, పెద్దారవీడు:మండల జడ్పిటిసి యేరువ చలమారెడ్డి పుట్టినరోజు వేడుకలను మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు, అభిమానుల నడుమ ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, ఎంపీడీవో రాజకుమార్ తో కలిసి ఆయన కేక్ కట్ చేయగా వైయస్సార్ సర్పంచులు ,ఎంపీటీసీలు , కార్యకర్తలు అందరూ కలిసి ఆయనకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. వైడిపాడు సర్పంచ్ బలుసు పాటి లుదియా నాగరాజు , జడ్పీటీసీ చలమారెడ్డి ను గజమాలతో సత్కరించి, శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు,బొకే లు అందించి శుభాకాంక్షలు తెలిపారు.వారందరిని ఆయన ఆప్యాయంగా పలకరించారు.అగ్ని న్యూస్ ప్రతినిధితో సర్పంచ్ బులుసుపాటి నాగరాజు, చిమట వెంగయ్య మాట్లాడుతూ 35 సంవత్సరాల రాజకీయ జీవితం లో అందరి మన్ననలు పొందుతూ, ఎక్కడ మచ్చలేని నాయకుడిగా, మంచితనానికి మారుపేరుగా నిలిచిన జెడ్పిటిసి ఏర్వా చలమారెడ్డి అన్న మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని ఆశించారు. జడ్పిటిసి ఏరువా చలమారెడ్డి మాట్లాడుతూ తనపై ఇంతటి అభిమానం చూపుతున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని, వచ్చే ఎన్నికల్లో ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో వైయస్సార్ జెండా మరల ఎగరవేసి సురేష్ ను మరల మంత్రి చేసుకుందామని పిలుపునిచ్చారు.










Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)